యూఎస్‌లో ఎంఎస్ కోసం...

నా స్టూడెంట్ బీటెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) చదువుతున్నాడు. యూఎస్‌లో ఎంఎస్ చేయడానికి ఉత్తమ ర్యాంకులున్న యూనివర్సిటీల వివరాలు తెలుపగలరు.

– ఎస్.నరసయ్య

■ యూఎస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఎంఎస్ చేయడానికి చాలా యూనివర్సిటీల్లో అవకాశం ఉంది. అందులో ముఖ్యమైనవి.. స్టాన్‌ఫోర్డ్, కొలంబియా, నార్త్ ఈస్టర్న్, జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూనివర్సిటీ ఆఫ్ ఆరిజోనా, యూనివర్సిటీ ఆఫ్ మియామి, యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటి, లారెన్స్ టెక్నలాజికల్ యూనివర్సిటీ, సెయింట్ లూయిస్ యూనివర్సిటీ, కార్నెగి మెలన్ యూనివర్సిటీ, కార్నెల్ యూనివర్సిటీ, డ్యూక్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ బ్రిడ్జ్ పోర్ట్, స్టీవెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. ఈ విశ్వవిద్యాలయాల వెబ్‌సైట్‌లకు వెళ్లి కోర్సుకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలుసుకోండి. కోర్సు ఫీజు, ఉద్యోగావకాశాలు లాంటి విషయాలను ఆధారంగా చేసుకొని సరైన విశ్వవిద్యాలయాన్ని ఎంచుకోండి. దానికి ముందు అక్కడ చదివిన, చదువుతున్నవారితో మాట్లాడి పూర్తి అవగాహన ఏర్పడ్డాకే నిర్ణయం తీసుకోండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

అసిస్టెంట్ కమాండెంట్

ఇండియన్ కోస్ట్ గార్డు అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులకు అర్హులైన పురుష, మహిళ అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

ఖాళీలు: మొత్తం 71. జనరల్ డ్యూటీ (జీడీ): 40, కమర్షియల్ పైలెట్ లైసెన్స్ (ఎస్ఎస్ఏ): 10, టెక్నికల్ (మెకానికల్): 06, టెక్నికల్ (ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్): 14, లా ఎంట్రీ: 01.

అర్హత: విభాగాన్ని అనుసరించి పన్నెండో తరగతి, డిగ్రీ, డిగ్రీ(ఇంజినీరింగ్/ లా), కమర్షియల్ పైలెట్ లైసెన్స్ ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి.

వయసు: జీడీ, టెక్నికల్ పోస్టులకు 01.07.1998 నుంచి 30.06.2002 మధ్య; కమర్షియల్ పైలెట్ లైసెన్స్‌కు 01.07.1998 నుంచి 30.06.2004 మధ్య; లా ఎంట్రీకి 01.07.1994 నుంచి 30.06.2002 మధ్య అభ్యర్థులు జన్మించి ఉండాలి.

ఎంపిక: స్టేజ్-1, స్టేజ్-2, స్టేజ్-3, స్టేజ్-4, స్టేజ్-5 పరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా

మూలవేతనం: రూ.56,100.

పరీక్ష రుసుము: రూ.250 (ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు).

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 09-02-2023.

వెబ్‌సైట్: https://joinindiancoastguard.cdac.in/

సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కానిస్టేబుల్ (డ్రైవర్), కానిస్టేబుల్స్ (డ్రైవర్-కమ్-పంప్-ఆపరేటర్- ఫైర్ సర్వీస్) ఉద్యోగాల భర్తీకి అర్హులైన పురుషుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

మొత్తం ఖాళీలు: 451.

కానిస్టేబుల్(డ్రైవర్): 183 పోస్టులు (యూఆర్-76, ఎస్సీ-27, ఎస్టీ-13, ఓబీసీ-49, ఈడబ్ల్యూఎస్-18)

కానిస్టేబుల్/ డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ (ఫైర్ సర్వీస్): 268 పోస్టులు (యూఆర్-111, ఎస్సీ-40, ఎస్టీ-19, ఓబీసీ-72, ఈడబ్ల్యూఎస్-26)

అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన ఉత్తీర్ణత. డ్రైవింగ్ లైసెన్స్ (హెవీ మోటార్ వెహికల్ లేదా ట్రాన్స్‌పోర్ట్ వెహికల్; లైట్ మోటార్ వెహికల్; మోటార్ సైకిల్ విత్ గేర్)తో పాటు మూడేళ్ల డ్రైవింగ్ అనుభవం ఉండాలి.

ఎంపిక: ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, డాక్యుమెంటేషన్, ట్రేడ్ టెస్ట్, రాత పరీక్ష, మెడికల్ ఎగ్జామినేషన్‌లతో.

శారీరక ప్రమాణాలు: ఎత్తు 167 సెం.మీ., ఛాతీ కొలత 80-85 సెం.మీ. ఉండాలి.

వయసు: 21 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి.

వేతన శ్రేణి: లెవెల్-3 రూ.21,700 - రూ.69,100.

దరఖాస్తు రుసుము: రూ.100 (ఎస్సీ, ఎస్టీ, ఈఎస్ఎం అభ్యర్థులకు మినహాయింపు)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 22-02-2023.

వెబ్‌సైట్: https://cisfrectt.in/index.php

ఈపీఐఎల్‌లో పోస్టులు

ఇంజినీరింగ్ ప్రాజెక్ట్స్ ఇండియా లిమిటెడ్ (ఈపీఐఎల్) పలు విభాగాల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 30

పోస్టులు: మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్, సీనియర్ మేనేజర్లు.

విభాగాలు: సివిల్ డిజైన్, ఆర్కిటెక్చర్, హెచ్ఆర్, ఐటీ, ఫైనాన్స్, మెకానికల్ తదితరాలు.

అసిస్టెంట్ మేనేజర్: సంబంధిత స్పెషలైజేషన్‌ను అనుసరించి కనీసం 55 శాతం మార్కులతో బీఈ/ బీటెక్/ ఎంఎంఈఐ ఉత్తీర్ణత. వయసు: 32 ఏళ్లు, రెండేళ్ల పని అనుభవం ఉండాలి.

మేనేజర్: సంబంధిత స్పెషలైజేషన్‌ను అనుసరించి కనీసం 55 శాతం మార్కులతో బీఈ/ బీటెక్/ ఎంఎంఈఐ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ/ ఎంబీఏ/ ఎంసీఏ ఉత్తీర్ణత. వయసు: 35 ఏళ్లు, నాలుగేళ్ల పని అనుభవం.

సీనియర్ మేనేజర్: సంబంధిత స్పెషలైజేషన్‌ను అనుసరించి కనీసం 55 శాతం మార్కులతో బీఈ/ బీటెక్/ ఎంఎంఈఐ/ బీఆర్క్/ పీజీ డిప్లొమా/ ఎంబీఏ/ ఏసీఎస్ ఉత్తీర్ణత. వయసు: 42 ఏళ్లు 9 ఏళ్ల పని అనుభవం ఉండాలి.

ఎంపిక: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూలతో

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 13-02-2023

వెబ్‌సైట్: https://epi.gov.in/

ప్రవేశాలు

నిట్ దిల్లీలో పీహెచ్‌డీ ప్రోగ్రాం

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దిల్లీ 2022-2023 స్ప్రింగ్ సెమిస్టర్ పీహెచ్‌డీ ప్రోగ్రాంలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పీహెచ్‌డీ (ఫుల్ టైం/ పార్ట్ టైం/ స్పాన్సర్డ్) ప్రోగ్రాం

విభాగాలు: సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ అండ్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, అప్లైడ్ సైన్సెస్.

అర్హత: సంబంధిత విభాగంలో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమానం ఉత్తీర్ణులై ఉండాలి.

ప్రవేశం: రాత పరీక్షలు, ఇంటర్వ్యూలతో

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-01-2023.

వెబ్‌సైట్: https://nitdelhi.ac.in/

వాక్ ఇన్

ఎన్ఈఎస్ఏసీ-మేఘాలయలో ప్రాజెక్ట్ స్టాఫ్

మేఘాలయలోని నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ (ఎన్ఈఎస్ఏసీ) ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: ప్రాజెక్ట్ అసోసియేట్

మొత్తం ఖాళీలు: 27

అర్హత: బీఈ/ బీటెక్/ ఎమ్మెస్సీ (రిమోట్ సెన్సింగ్/ జియోఇన్ఫర్మేటిక్స్/ స్పేషియల్ ఇన్ఫర్మేషన్ సైన్స్/ కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) ఉత్తీర్ణత.

వయసు: 35 ఏళ్లు మించకూడదు.

వేతనం: రూ.31000.

ఎంపిక: ఇంటర్వ్యూతో

దరఖాస్తు: సంబంధిత ధ్రువపత్రాలతో అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలి.

ఇంటర్వ్యూ వేదిక: NESAC, Umiam.

ఇంటర్వ్యూ తేది: 06-08.02.2023

వెబ్‌సైట్: https://nesac.gov.in/

ఎల్ఐసీలో ఏడీఓ కొలువులు

జీవిత బీమా అనగానే ఎవరికైనా వెంటనే గుర్తుకొచ్చే పేరు.. ఎల్ఐసీనే. బీమా రంగంలో ఎన్నో కొత్త సంస్థలు వచ్చినా.. భారతీయ జీవిత బీమా సంస్థ ప్రత్యేకతే వేరు. ఈ సంస్థ తాజాగా దేశవ్యాప్తంగా ఉన్న ఎల్ఐసీ కార్యాలయాల్లో 9394 అప్రెంటిస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఏడీఓ) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. డిగ్రీ పాసైన అభ్యర్థులు, ముంబయిలోని ఇన్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఫెలోషిప్ ఉన్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. లైఫ్ ఇన్సూరెన్స్ రంగం, ఫైనాన్స్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. ఎల్ఐసీ ఉద్యోగులూ, ఏజెంట్లూ దరఖాస్తు చేసుకోవచ్చు. మార్కెటింగ్‌లో మెలకువలు, వాక్చాతుర్యం ఉన్న అభ్యర్థులకు మెరుగైన అవకాశాలు ఉంటాయి. పరీక్ష, ఇంటర్వ్యూలో చూపిన ప్రతిభతో నియామకాలు చేపడతారు.

ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని ఎల్ఐసీ సంస్థ ప్రధాన కార్యాలయం ముంబయిలో ఉంది. 66 ఏళ్లుగా బీమా రంగంలో తన అమూల్యమైన సేవలను అందిస్తూనే ఉంది. సుమారు 1.14 లక్షలమంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. మొత్తం పోస్టుల్లో హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య జోనల్ కార్యాలయం పరిధిలో 1408 ఖాళీలున్నాయి.

డివిజన్ల వారీగా ఖాళీలు

కడప-90, హైదరాబాద్-91, కరీంనగర్-42, మచిలీపట్నం-112, నెల్లూరు-95, రాజమహేంద్రవరం-69, సికింద్రాబాద్-94, విశాఖపట్నం-57, వరంగల్-62, బెంగళూరు(1)- 115, బెంగళూరు(2)- 117, బెల్గాం-66, ధార్వాడ్-72, మైసూర్-108, రాయచూర్-83, షిమోగా-51, ఉడిపి-84.

విధులు, ప్రయోజనాలు

ఇది మార్కెటింగ్ ఉద్యోగం కాబట్టి ఎక్కువగా ప్రయాణాలు చేయాలి. ఎంపికైన అభ్యర్థులు.. జీవిత బీమా ఏజెంట్లను నియమించాలి. ఏజెంట్ల స్థిరమై బృందాన్ని ఏర్పర్చడానికి తగిన వ్యక్తులను అన్వేషించాలి. అలా నియమించిన వ్యక్తులు ఎల్ఐసీ బీమా వ్యాపారాన్ని వృద్ధి చేయడానికి.. ఏజెంట్ల బృందానికి అవసరమైన శిక్షణ, సలహాలు, సూచనలు ఇస్తారు. అలాగే పాలసీదార్లకు అమ్మకాల అనంతర సేవలను కూడా తప్పనిసరిగా అందజేయాలి.

అప్రెంటిస్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా ఎంపికైన అభ్యర్థికి అప్రెంటిస్ కాలంలో స్టైపెండ్‌గా నెలకు సుమారు రూ.51,500 చెల్లిస్తారు. శిక్షణ కాలం ముగిసిన తర్వాత అమలులో ఉన్న నియమాల ప్రకారం ఇతర ప్రయోజనాలతోపాటు గ్రాట్యుటీ, డిఫైన్డ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్, ఇతర సదుపాయాలు ఉంటాయి. ఉద్యోగం పర్మినెంట్ అయిన తర్వాత డెవలప్‌మెంట్ ఆఫీసరు అనుబంధ ప్రోత్సాహకాలకు కూడా అర్హులవుతారు.

ఎలా సన్నద్ధం కావాలి?

ఎల్ఐసీ ఏడీఓ పూర్వ ప్రశ్నపత్రాలను నిశితంగా పరిశీలించాలి. దాంతో ప్రశ్నల స్థాయిని అర్థం చేసుకోగలుగుతారు. దానికి అనుగుణంగా సన్నద్ధం కావాలి.

రీజనింగ్ ఎబిలిటీ: ఈ సెక్షన్‌లో ప్రశ్నలు అభ్యర్థుల తార్కిక ఆలోచనా విధానాన్ని పరీక్షించేలా ఉంటాయి. మేథమెటికల్ రీజనింగ్, లైనియర్ అండ్ సర్క్యులర్ సిటింగ్ ఎరేంజ్‌మెంట్స్, పజిల్స్, ఆల్ఫాబెట్ సిరీస్, కోడింగ్-డికోడింగ్, డిస్టెన్స్ అండ్ డైరెక్షన్, బ్లడ్ రిలేషన్స్, స్టేట్‌మెంట్స్ అండ్ కన్‌క్లూషన్స్, స్టేట్‌మెంట్స్ అండ్ ఆర్గ్యుమెంట్స్, నంబర్ సిరీస్, క్లాక్స్ అండ్ క్యాలెండర్స్, డేటా ఇంటర్‌ప్రెటేషన్, మిర్రర్ ఇమేజస్, డెసిషన్ మేకింగ్.. మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

న్యూమరికల్ ఎబిలిటీ: సింప్లిఫికేషన్, నంబర్ సిరీస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, ఏవరేజ్, పర్సంటేజ్, టైమ్ అండ్ వర్క్, ఏరియా, ప్రాఫిక్ అండ్ లాస్, సింపుల్ అండ్ కాంపౌండ్ ఇంట్రెస్ట్, టైమ్ అండ్ స్పీడ్, ఇన్వెస్ట్‌మెంట్, హెచ్‌సీఎఫ్, ఎల్‌సీఎం, ప్లాఫ్లమ్ ఆన్ ఏజెస్, బార్ గ్రాఫ్, పిక్టోరియల్ గ్రాఫ్, పైచార్ట్.. మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్: ఈ విభాగంలో వర్తమానాంశాలు, జనరల్ నాలెడ్జ్‌పై అభ్యర్థులకున్న పరిజ్ఞానాన్ని పరీక్షిస్తారు. జాతీయ, అంతర్జాతీయ వర్తమానాంశాలు, బ్యాంకింగ్ అవేర్‌నెస్, జనరల్ సైన్స్, జనరల్ నాలెడ్జ్, సైన్, టెక్నాలజీ, స్పోర్ట్స్, కల్చర్ అండ్ బ్యాంకింగ్ సెక్టర్, బడ్జెట్ అండ్ ఫైవ్ ఇయర్ ప్లాన్స్, ప్రిన్సిపల్స్ ఆఫ్ ఇన్సూరెన్స్, కరెంట్ ఈవెంట్స్ ఫ్రమ్ స్పోర్ట్స్, అవార్డ్స్ అండ్ ఆనర్స్, సైన్స్ ఇన్వెన్షన్స్ అండ్ డిస్కవరీస్, దేశాలు, రాజధానులు, కరెన్సీలు, భారతదేశ చరిత్ర, భారత ఆర్థిక వ్యవస్థ, భారత రాజ్యాంగం, భారతదేశ రాజకీయాల నుంచి ప్రశ్నలుంటాయి.

ఇంగ్లిష్: గ్రామర్, ఒకాబ్యులరీ, రీడింగ్ కాంప్రహెన్షన్ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. సిననిమ్స్, యాంటనిమ్స్, సెంటెన్స్ ఎర్రర్ అండ్ సెంటెన్స్ కరెక్షన్, ఫిల్‌ఇన్ ద బ్లాంక్స్, సెంటెన్స్ ఎరేంజ్‌మెంట్/ వర్డ్ ఎరేంజ్‌మెంట్, కాంప్రహెన్షన్ అండ్ క్లోజ్ టెస్ట్, ఒకాబ్యులరీ క్వశ్చన్స్, పేరా కనెక్టర్స్, పేరా కంప్లీషన్, పేరా రీస్టేట్‌మెంట్, పేరాగ్రాఫ్ ఇన్‌ఫిరెన్స్, పేరా ఫిల్లర్స్, ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్.. మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

ఇన్సూరెన్స్ మార్కెటింగ్: ఫైనాన్షియల్ అవేర్‌నెస్, ఇన్సూరెన్స్ మార్కెట్ అవేర్‌నెస్ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. ప్రధానంగా.. ఇండియన్ ఫైనాన్షియల్ మార్కెట్, స్టాక్ మార్కెట్స్ అండ్ బాండ్ మార్కెట్స్, మనీ మార్కెట్స్ అండ్ డెయిర్ రోల్ ఇన్ ద ఫైనాన్షియల్ సిస్టమ్, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ, రెగ్యులేటరీ ఏజెన్సీస్ అండ్ ఇన్సూరెన్స్, డెరివేటివ్స్ మార్కెట్స్ అండ్ ప్రైవేట్ ఇండస్ట్రీ, రెగ్యులేటరీ ఏజెన్సీస్ అండ్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ, డెరివేటివ్స్ మార్కెట్స్ అండ్ ప్రైవేట్ ఇన్వెస్టింగ్, ప్రైమరీ మార్కెట్స్ అండ్ సెకండరీ మార్కెట్స్, ది స్టడీ ఆఫ్ ది ఫారిన్ ఎక్ఛేంజ్ ఇంటర్‌బ్యాంక్ మార్కెట్, ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫ్ ఎఫ్ఎస్‌డీసీ, ఫైనాన్షియల్ స్టెబిలిటీ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్... ప్రశ్నలు ఇస్తారు.

ఇన్సూరెన్స్ మార్కెట్ అవేర్‌నెస్: ఇంట్రడక్షన్ అండ్ హిస్టరీ ఆఫ్ లైఫ్ ఇన్సూరెన్స్, హిస్టరీ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్, టైప్స్ ఆఫ్ ఇన్సూరెన్స్, ఇండియన్ ఇన్సూరెన్స్ మార్కెట్, ఇన్సూరెన్స్ కరెంట్ అఫైర్స్, ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మెన్, కరెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్స్, యూఎల్ఐపీ (యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ పబ్లిక్), సెక్టార్ ఇన్సూరెన్స్ కంపెనీస్, గ్లాసరీ ఆఫ్ ఇన్సూరెన్స్ టర్మ్స్, ప్రైవేట్ సెక్టార్ ఇన్సూరెన్స్ కంపెనీస్, ఎంప్లాయ్‌మెంట్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ (ఈఎస్ఐఎస్), అబ్రివేషన్స్ రిటేటెడ్ టు ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ, ఇన్సూరెన్స్ అవేర్‌నెస్ రిలేటెడ్ టాపిక్స్, స్కీమ్స్ రిలేటెడ్ టు ఇన్సూరెన్స్ (పీఎంఎఫ్‌బీవై, పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి.

9394 పోస్టుల భర్తీకి ప్రకటన

ఎంపిక ఇలా..

అభ్యర్థులను మూడు కేటగిరీలుగా విభజించి ఏడీఓ పరీక్షను నిర్వహిస్తారు.

1.ఓపెన్ కేటగిరీ (అభ్యర్థులు అందరికీ) 2. ఎల్ఐసీ ఎంప్లాయీ (ఎల్ఐసీలో పనిచేసే ఫుల్‌టైమ్, శాలరీ ఉద్యోగులకు) 3. ఎల్ఐసీ ఏజెంట్ (ఎల్ఐసీ ఏజెంట్లుగా పనిచేసేవారికి).

రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాత పరీక్షను ప్రిలిమినరీ, మెయిన్స్ అనే రెండు దశల్లో నిర్వహిస్తారు. ప్రిలిమినరీలో సెక్షన్-1 రీజనింగ్‌లో 35 ప్రశ్నలకు 35 మార్కులు. సమయం 20 నిమిషాలు. సెక్షన్-2 న్యూమరికల్ ఎబిలిటీలో 35 ప్రశ్నలకు 35 మార్కులు, సమయం 20 నిమిషాలు. సెక్షన్-3లో ఇంగ్లిష్ లాంగ్వేజ్ 30 ప్రశ్నలకు, 30 మార్కులు, సమయం 20 నిమిషాలు. మొత్తం 100 మార్కులు. సమయం గంట. ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో సాధించిన మార్కులను ర్యాంకింగ్‌కు పరిగణించరు.

ప్రిలిమినరీ పరీక్షలో చూపిన ప్రతిభ ప్రకారం మెరిట్, రిజర్వేషన్లు అనుసరించి విభాగాల వారీ ఖాళీలకు 20 రెట్ల సంఖ్యలో అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేస్తారు.

మెయిన్ పరీక్షలో 3 సెక్షన్లు ఉంటాయి. సెక్షన్-1లో రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీకి సంబంధించిన 50 ప్రశ్నలకు, 50 మార్కులు. సెక్షన్-2లో జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ (గ్రామర్, ఒకాబ్యులరీ)లో 50 ప్రశ్నలకు, 50 మార్కులు. సెక్షన్-3లో ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ మార్కెటింగ్ అవేర్‌నెస్ (లైఫ్ ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ సెక్టార్)కు సంబంధించిన 60 ప్రశ్నలకు 60 మార్కులు. మొత్తం 160 ప్రశ్నలను 120 నిమిషాల్లో పూర్తిచేయాలి.

మెయిన్స్‌లో ప్రతిభ చూపినవారికి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. దీనికి 40 మార్కులు. తుది ఎంపికలో ప్రిలిమ్స్ మార్కులు పరిగణనలోకి తీసుకోరు. మెయిన్స్, ఇంటర్వ్యూ మార్కులతో నియామకాలుంటాయి.

దరఖాస్తు ఎలా?

దరఖాస్తు ఫీజు: రూ.750 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ.100.

అభ్యర్థుల వయసు: 01.01.2023 నాటికి 21 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ప్రభుత్వ నియమ, నిబంధనలకు లోబడి ఎస్సీ/ఎస్టీ/ ఓబీసీ / ఈడబ్ల్యూఎస్‌లకు రిజర్వేషన్లు ఉంటాయి.

దరఖాస్తుకు చివరి తేదీ: 10.02.2023

ప్రిలిమినరీ పరీక్ష తేదీ: 12-03-2023.

మెయిన్ పరీక్ష తేదీ: 08-04-2023.

వెబ్‌సైట్: https://licindia.in/

ఎన్‌సీసీతో ఆర్మీలో అవకాశం!

నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్‌సీసీ)లో చేరినవారిని ఆర్మీ ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోంది. అన్ని నియామకాల్లోనూ కొన్ని పోస్టులను వారి కోసమే కేటాయిస్తుంది. అలాగే ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ పేరుతో ప్రత్యేక నోటిఫికేషన్ ఏటా విడుదల చేస్తోంది. మహిళలు సహా అవివాహిత గ్రాడ్యుయేట్లు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్వ్యూలో చూపిన ప్రతిభతో శిక్షణలోకి తీసుకుంటారు. దీన్ని విజయవంతంగా పూర్తిచేసుకున్నవారు లెఫ్టినెంట్ హోదాతో విధులు నిర్వర్తిస్తారు. ఆకర్షణీయ వేతనాలు, ప్రోత్సాహకాలు వీరికి దక్కుతాయి. ఇటీవల వెలువడిన ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ ప్రకటనకు సంబంధించిన వివరాలు...

ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్ విధానంలో ఏడాదికి రెండుసార్లు ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ పోస్టుల భర్తీకి ప్రకటనలు విడుదల చేస్తోంది. డిగ్రీతో పాటు ఎన్‌సీసీ అర్హత ఉన్నవారు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను అభ్యర్థులు పొందిన అకడమిక్ మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్టు చేస్తారు. ఇలా వడపోతలో నిలిచినవారికి సెలక్షన్ కేంద్రాల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఏపీ, తెలంగాణ అభ్యర్థులకు బెంగళూరులో మౌఖిక పరీక్ష ఉంటుంది. సైకాలజిస్ట్, గ్రూప్ టెస్టింగ్ ఆఫీసర్, ఇంటర్వ్యూ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఇవి జరుగుతాయి. రెండు దశల్లో ఐదు రోజులు కొనసాగుతాయి. తొలిరోజు స్టేజ్-1లో ఉత్తీర్ణులైనవారే తర్వాతి 4 రోజులు నిర్వహించే స్టేజ్ 2 ఇంటర్వ్యూలో కొనసాగుతారు. ఇందులోనూ మెరిస్తే వైద్య పరీక్షలు నిర్వహించి, శిక్షణలోకి తీసుకుంటారు.

ఎంపికైతే...

ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ విధానంలో ఎంపికైనవారికి ఈ ఏడాది అక్టోబరు నుంచి ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ, చెన్నైలో 49 వారాల శిక్షణ ఉంటుంది. ఈ సమయంలో ప్రతి నెలా రూ.56,100 స్టైపెండ్ చెల్లిస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నవారికి పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ డిగ్రీని మద్రాస్ యూనివర్సిటీ ప్రదానం చేస్తుంది. అనంతరం లెఫ్టినెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఇలా చేరినవారు పదేళ్లపాటు ఉద్యోగంలో కొనసాగవచ్చు. వ్యవధి పూర్తయిన తర్వాత సంస్థ అవసరాలు, అభ్యర్థుల ఆసక్తుల ప్రకారం కొందరిని శాశ్వత ఉద్యోగం (పర్మనెంట్ కమిషన్) కిందికి తీసుకుంటారు. మిగిలినవారికి మరో నాలుగేళ్లపాటు సర్వీస్ పొడిగిస్తారు. ఆ తర్వాత వీరు వైదొలగాలి. లెఫ్టినెంట్‌గా విధుల్లో చేరినవారు రెండేళ్ల అనుభవంతో కెప్టెన్, ఆరేళ్లకు మేజర్, 13 ఏళ్ల సేవలతో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలకు చేరుకోవచ్చు. వీరికి రూ.56,100 మూలవేతనంతోపాటు మిలట్రీ సర్వీస్ పే, డీఏ, హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు అందుతాయి. తొలి నెల నుంచే రూ.లక్షకు పైగా వేతనంగా అందుకోవచ్చు. పలు ప్రోత్సాహకాలూ పొందవచ్చు.

పోస్టు: ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ

మొత్తం ఖాళీలు: 55. వీటిలో 50 పురుషులకు, 5 మహిళలకు కేటాయించారు. ఈ రెండు విభాగాల్లోనూ 6 (పురుషులు 5, మహిళలు 1) పోస్టులు యుద్ధంలో మరణించిన ఆర్మీ ఉద్యోగుల పిల్లలకు దక్కుతాయి.

అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ప్రస్తుతం ఆఖరు సంవత్సరం కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే మూడు అకడమిక్ సంవత్సరాలు ఎన్‌సీసీ సీనియర్ డివిజన్ వింగ్‌లో కొనసాగి ఉండాలి. ఎన్‌సీసీ సి సర్టిఫికెట్‌లో కనీసం బి గ్రేడ్ పొందాలి. యుద్ధంలో మరణించిన ఆర్మీ ఉద్యోగుల పిల్లలకు ఎన్‌సీసీ సి సర్టిఫికెట్ అవసరం లేదు.

వయసు: జులై 1, 2023 నాటికి 19 నుంచి 25 ఏళ్లలోపు ఉండాలి. జులై 2, 1998 - జులై 1, 2004 మధ్య జన్మించినవారు అర్హులు.

ఆన్‌లైన్ దరఖాస్తులు: ఫిబ్రవరి 15 మధ్యాహ్నం 3 వరకు స్వీకరిస్తారు.

వెబ్‌సైట్: https://www.joinindianarmy.nic.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

హెచ్ఆర్

సంస్థ: ఎంరోడ్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: 02.02.2023
అర్హతలు: హెచ్ఆర్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/44e937

డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: స్వియో కార్పొరేట్ అండ్ ఐటీఈఎస్
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: 02.02.2023
అర్హతలు: బ్లాగింగ్, కంటెంట్ రైటింగ్, కాపీ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మార్కెటింగ్, గూగుల్ యాడ్‌వర్డ్స్, గూగుల్ ఎనలిటిక్స్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/228878

సోష